
పీర్జాదిగూడలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి పాల్గొన్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్


పీర్జాదిగూడలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న స్థానికులు, నాయకులు, పార్టీ శ్రేణులు


చామకూర మల్లారెడ్డికి మద్దతుగా బోడుప్పల్‌లోని 28 డివిజన్లలో వెస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో మైనార్టీ మహిళ ను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సుమన్‌నాయక్, టీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలువాలి
- రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచినా.. నయాపైసా అభివృద్ధి చేసిండా..?
- పీర్జాదిగూడలో ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**పీర్జాదిగూడ, నవంబర్ 19:** ప్రజల్లో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసినం..కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ప్రజలను అభ్యర్థించారు. గత ప్రభుత్వాల కంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో మారుమూల గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిందని చెప్పారు. ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి,మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల బీఆర్ఎస్ పై ఉన్న ఆదరణ చూస్తుంటే ఎన్నికల్లో ఘన విజయం ఖాయమన్నారు. నియోజకవర్గంలో గతంలో ఉన్న అభివృద్ధి, ప్రస్తుతం తాను చేస్తున్న అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని సూచించారు. కాంగ్రెసోళ్లు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క రోడ్డైనా వేయించిండా, ఒక్కసారైనా మీ ప్రాంతానికి వచ్చిండా... నయా పైసా అయిన అభివృద్ధి పనులు చేసిండా.. అలాంటి పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దని మంత్రి మాల్లారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో పీర్జాదిగూడలోని ప్రాంతాలు నీరులేక ఎన్నో ఇబ్బందుల పడ్డారని, ఇప్పుడు ఇంటింటికి నీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కులేదా...నాలుగున్నర ఏండ్లలో నియోజకవర్గం ప్రజలకు ఓ సేవకుడిగా, ఓ సైనికుడిగా, ఓ వాచ్‌మెన్‌గా ఏ బాధొచ్చినా, సమస్య వచ్చినా...నిత్యం ప్రజల్లో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ సేవలందిస్తున్నామని తెలిపారు. తనను మరోసారి ఆదరిస్తే మున్సిపల్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అలియాబాద్‌లో ప్రచారం చేస్తున్న శాలిని మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్ కుమార్‌యాదవ్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, అశోక్, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు


మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి మల్లారెడ్డి కోడలు శాలినిరెడ్డి తదితరులు


మేడ్చల్ 23వ వార్డులో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ కొడె మహేశ్


మేడ్చల్‌లో తన వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి


మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, కౌన్సిలర్ ఉమానాగరాజు


కీసర మెయిన్‌రోడ్డులో షాప్‌ల వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..

**శామీర్‌పేట, నవంబర్ 19:** అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రజలను కోరారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఆదివారం మంత్రి మల్లా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. పొన్నాల్ గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 60 మంది బీఆర్ఎస్ పార్టీలో చేర గా, శామీర్‌పేట గ్రామంలో ముదిరాజ్, ఎరుకల సంఘాల నుంచి 200ల మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఆజయలక్ష్మి, ఉపసర్పంచ్ రమేశ్‌యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, కీసర గుట్ట మాజీ సభ్యుడు వేణుగౌడ్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల్ వాసులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 19:** కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టాలనే దుర్బుద్ధితో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిధి ఎదులాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు భద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, సర్పంచ్ సురేశ్, మాజీ ఎంపీటీసీ రవి, సహకార సంఘం డైరెక్టర్ ధర్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎదులాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు


పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


6వ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం